1-1993 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 64 సంచిక :1 విడిప్రతి : రు. 2.00 లు

Regd. No. NNL 18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

సింహపురీయులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

రొటేరియన్. డి.సి. హరిబాబు
నెల్లూరు. ఫోన్ : 23649

కొత్తసంవత్సరం కానుకగా

# కార్పొరేషన్ల పంపకం!

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకోట్ల విజయభాస్కరరెడ్డి నూతన సంవత్సర కానుకగా ఎమ్మెల్యేలకు వివిధ పదవులు పంపకం చేయాలని నిర్ణయించుకున్నారు. జనవరి మొదటి వారంలో పదవుల పంపకానికి శ్రీకారం చుట్టనున్నట్లు కోట్ల ఇటీవల జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో వెల్లడించారు. అనేక కార్పోరేషన్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ల, డైరెక్టర్ల పదవులు చాలావరకు ఖాళీగా వున్నాయి. జనార్దనరెడ్డి రాజీనామా చేసేముందు కొన్ని కార్పోరేషన్లకు, మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. వాటిలో కొన్నిటికి ఈనాటి వరకు ఉత్తర్వులు వెలువడలేదు. ఖాళీగా వున్న పదవుల జాబితాను తయారుచేసి జనవరి మొదటివారంలో నియామకాలు చేపట్టేందుకు వీలుగా 'అన్ని' ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివిధ కార్పోరేషన్లు, మార్కెట్ కమిటీల డైరెక్టర్ పదవులకు పేర్లు ఇవ్వాల్సిందిగా 'కోట్ల' ఎమ్మెల్యేలను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గాల్లోని ఛోటా నాయకుల జాబితాలను ముఖ్యమంత్రికి అందజేశారు. శీతాకాల శాసనసభ సమావేశాల తర్వాత ఎమ్మెల్యేలు సొంత ఊర్లకు చేరుకున్నారు. పదవుల పంపకాన్ని దృష్టిలో పెట్టుకుని తిరిగి జనవరి మొదటివారంలో రాజధానికి చేరుకుంటారు.

## నాదెండ్ల ప్రచారం

కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి పదవిని వదిలి తిరిగి కేంద్రమంత్రివర్గంలో చేరతారని మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ప్రచారం చేస్తున్నారు. కోట్ల కేంద్రానికి వెళ్తే ఆ తర్వాత తానే ముఖ్యమంత్రి అన్న ధోరణిలో అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్యేలతో ముచ్చటించడం కోట్ల వర్గానికి ఇబ్బందిగా వుంది.



నెల్లూరు మహిళా క్రీడోత్సవాల ప్రారంభంలో మార్చ్ ఫాస్ట్ చేస్తున్న నెల్లూరు క్రీడాకారిణులు; పోటాపోటీగా జరిగిన గుంటూరు – వరంగల్ హాకీ పోటీలో ఒక సన్నివేశం ఇందులో గుంటూరు జట్టు విన్నర్స్‌గా ...పొందిది ; పోటీలకు ముగింపు పల్కుతున్న క్రీడా మంత్రిణి గీతారెడ్డి

# ...పాణ్యమైతే శ్రేయస్కరమని భావిస్తున్నారట!

ముఖ్యమంత్రికి ఉప ఎన్నిక ...ం పట్టుకున్నట్లుంది. ఎక్కడినుంచి ... చేయాలన్న విషయమై ఆయన తర్జన ... పడుతున్నారు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి అప్పుడే మూడు నెలలు గడచిపోయాయి. మరో మూడు నెలల్లో అంటే మార్చి 9తేదిలోగా కోట్ల శాసన సభకు ఎన్నికై తీరాలి. మొదట కర్నూలు అసెంబ్లీ నియోజక వర్గంనుంచి పోటీ చేయాలని నిర్ణయించారు. అయితే ఇటీవలి బాబ్రీమసీద్ గొడవల కారణంగా ముస్లింలు అధిక సంఖ్యలో వున్న కర్నూలు నుంచి పోటీ చేయడం అంత శ్రేయస్కరం కాదని ఆయన పునరాలోచనలో పడ్డారు. పాణ్యం నియోజకవర్గమైతే ఎలా ఉంటుందో ఆరాతీయాల్సిందిగా కోట్ల ఇంటలిజెన్స్ వర్గాలను కోరినట్లు భోగట్టా. పాణ్యం నియోజక వర్గంలో పార్టీల ప్రాతిపదికన గాక భుజబలం

కొరవ 7 పేజిలో

ఆత్మబంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మీ ఇంట్లో జరిగే ఫంక్షన్లకు, శుభకార్యాలకు, డిన్నర్లకు
మీరూ మీ శ్రీమతి గారు ఆలోచించాల్సిన అవసరం లేదు
ప్యూర్ వెజిటేరియన్ & నాన్ వెజిటేరియన్, నేతి మిఠాయిలు, ఐస్‌క్రీమ్స్
మరెన్నో రకాలతో మీ వెంట వున్నది

☏ 27388, 26888
26844, 28529

మీ మా

మురళీకృష్ణ 70

మద్రాస్ బస్టాండ్, నెల్లూరు

A/C రెస్టారెంట్

మీ రాకను అభిలషించు

మురళీకృష్ణ గోపాలయ్య

# యానాదిరెడ్డి లేచాడండి!

కావలి ఎమ్మెల్యే కటికె యానాది రెడ్డిగారు చాలాకాలం తర్వాత అసెంబ్లీలో నోరు విప్పారు. మూడో టర్మ్ ఎమ్మెల్యేగా వున్న ఆయన అసెంబ్లీలో నోరు విప్పటం బహుశా ఇది రెండోసారి కావచ్చుని తోటి శాసన సభ్యులొకరు వ్యాఖ్యానించారు. 1978-80మధ్య ఎప్పుడో ఒకసారి నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి మద్దతించి మాట్లాడారట. తిరిగి ఇప్పుడు శీతాకాల సమావేశాల్లో అన్వారీ కమిషన్ రిపోర్టుపై జరిగిన చర్చలో తెలుగు దేశం ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడ్ని ఉద్దేశించి ఏకంగా పద్యమే చదివేశారు.

అన్వారీ రిపోర్టుపై జరిగిన చర్చలో చంద్రబాబు మాట్లాడాక తనకు అవకాశం ఇవ్వాలని యానాదిరెడ్డి అప్రయత్నంగా చేయి పైకెత్తారట. అది గమనించిన నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు విష్ణువర్ధనరెడ్డి, మాదాల జానకిరామ్, కందుకూరు ఎమ్మెల్యే మహీధరరెడ్డి, రేపల్లె ఎమ్మెల్యే అంబటి రాంబాబు ప్రభృతులు దిగ్గరగా అరుస్తూ యానాదిరెడ్డికి ఛాన్సు ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. యానాదిరెడ్డి మూడో టర్మ్ ఎమ్మెల్యేగా వున్నా ఇంతవరకు నోరువిప్పలేదు కాబట్టి ఆయనను మాట్లాడించాలని మాదాల జానకిరామ్ పట్టుబట్టారు. దానితో స్పీకర్ అనుమతించక తప్పలేదు. యానాదిరెడ్డి లేచి నిలబడి మైకు సరిచేసుకుంటుంటే సభయావత్తు అటెన్షన్‌లోకి వచ్చి, ఆయనపై దృష్టి కేంద్రీకరించింది; సభ్యులంతా మాటలాపి, ఊపిరి బిగబట్టి, ఆనోటినుంచిరాలే ముత్యాలకోసం ఆతృతగా ఎదురు చూశారు.

"అధ్యక్షా! ఇప్పుడు జరుగుతున్న చర్చ, సభ్యులు మాట్లాడిన తీరు చూస్తుంటే నాకు భర్తృహరి సుభాషితం ఒకటి గుర్తొస్తోంది" అంటూ "క్రిమిసముదాయ సంకులము..." అన్న పద్యం ఎత్తుకొని ఆసాంతం చదివి "ఇలా ఉంది చంద్రబాబు పరిస్థితి" అనిచెప్పి తక్కున సీట్లో కూర్చున్నారు యానాదిరెడ్డిగారు. దానితో కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేస్తూ పద్యం భావాన్ని వివరించాలని కోరారు. యానాదిరెడ్డి ముసిముసిగా నవ్వుతూ

## హైదరాబాదు సరదాలు సరసాలు

"ఒక కుక్క.... కుళ్లి పురుగులు పట్టిన ఎముకను నములుతూ అదే సమస్తం" అనుకుంటూ పక్కనే దేవేంద్రుడంతటి వాడు నడిచివెళ్తున్నా పట్టించుకోకుండా ఆనందించిందట' అలావుంది చంద్రబాబు పరిస్థితి" అని అరటి తొక్కొలిచినట్లు అర్థాన్ని విడమర్చి చెప్పారు. యానాదిరెడ్డి పద్య పఠనంలో మునిగిపోయిన 'దేశం' ఎమ్మెల్యేలకు ఇదంతా చంద్రబాబు నాయుడ్ని ఉద్దేశించింది అన్నసంగతి ...ర్థం విప్పిచెబితే గానీ తెలీలేదు. ఏమైతే ఏమి ఆరోజున యానాదిరెడ్డిగారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో 'భేష్' అన్పించుకున్నారు.

* * *

## "నేను జడ్ కేటగిరీ వాణ్ణి"

ప్రధాని తనయుడు పి.వి.రంగారావు ఏమిచేసినా అది వార్తలకు దారితీస్తుంది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి, స్పీకర్ మాత్రమే వచ్చే గేటుగుండా పి.వి.రంగారావు రావడం పట్ల ప్రతిపక్ష నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, బోడేపూడి వెంకటేశ్వర రావు ప్రభృతులు అభ్యంతరం తెలిపారు. ఈ విషయాన్ని కొందరు ఎమ్మెల్యేలు పి.వి.రంగారావు దృష్టికి తీసుకెళ్లగా 'నేను జడ్ కేటగిరివాడ్ని . నా ఇష్టం వచ్చిన గేటుగుండా వస్తాను". అన్నారట. దానితో సదరు ఎమ్మెల్యేలు ముక్కుమీద వేలెట్టుకొని మరీ దొడుతీసారు.

ఇలా ఉండగా వైజాగ్ పర్యటనలో స్కూలు పిల్లల్ని రోడ్డు వెంబడి నిల్చోబెట్టించుకొని స్వాగతం అందుకున్న రంగారావు వైఖరిపై చాలా మంది మంత్రులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. దానితో ఇకమీదట విద్యామంత్రి రంగారావు ఎక్కడకు వెళ్ళినా స్కూలు పిల్లల్ని రోడ్డవెంబడి నిల్చోబెట్టరాదని ముఖ్యమంత్రి జిల్లా విద్యాశాఖాధికారులకు తాకీదులు పంపారు.

* * *

## విశాఖ వర్ధంతి, జయంతుల పోటాపోటి

రాజకీయాల్లో పవిత్రమైన గురుశిష్య సంబంధం కూడా లెక్కలోకి

తరవ 11 పేజిలో

## పినాకిని తీరం

### తెగిపోయిందా?

జనార్ధన రెడ్డి - జె.కె. రెడ్డి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయా? జె.కె. నడిగితే ఒక నవ్వు మొహాన పారేస్తాడు. దాని భావం గ్రహించడం నా బోటి వారికి సాధ్యం కాదు; అందువల్ల ఆయన్ను ఈ విషయం అడగలేదు. జనార్ధన రెడ్డి గారిని అడుగుదామా అంటే నా కార్యక్రమాలన్నింటికీ వస్తున్నాడు గదా అని ఆకుకు అందకుండా పోకకు పొందకుండా వుంటుంది ఆయన సమాధానం. అందువల్ల ఆయన్నీ అడుగలేదు. పాత్రికేయుడికి యిక మిగిలింది ఊహాగానమే గదా!

నా కనిపిస్తుంది - రాజీనామాతో జనార్ధన రెడ్డికి జె.కె. రాంరాం చెప్పాడా అని! శాసనసభ్యుడుగా టవున్‌లో గాని, ఇతర చోట్ల గాని జనార్ధన రెడ్డి కార్యక్రమాలకు జె.కె. హాజరు కావచ్చు గాని, హైదరాబాదులో జనప్రియ జనాన వైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటారు. నిజమేనా? పదేళ్ల అనుబంధపు తాడును తెగిందాకా ఎవరు లాగారు? జనార్ధన రెడ్డి దూరం చేసుకున్నాడా, జె.కె. రెడ్డి దూరంగా వైదొలగాడా? ఇరువురి మధ్య విముఖతకు, ఎడబాటుకు ఎవరికి వారికి సహేతుకమైన, బలమైన కారణాలున్నాయా? లేక, పరస్పర అపోహలు అసంతృప్తులు కడకు ఈ విధంగా పరిణమించిందా? ఇదీ కాకుంటే, ఏమైనా రాజకీయ కలహాశక్తులు వీరిద్దరి మధ్య అఘాథాన్ని పెంచాయా?

సోదర భావంతో పరాయి పురుషునితో మాట్లాడిన పెళ్లాంను అనుమానించే మొగుడు వలె, తమ అనుయాయి లెవరైనా తమ రాజకీయ ప్రత్యర్థులతో పాత పరిచయంతోనే, మర్యాదకోసమో పలకరిస్తే వారి విశ్వాస విధేయతలను శంకించడం మినహాయింపు లేకుండా రాజకీయ నాయకుల కుండే జబ్బు. రెండు పడవల్లో కాలుపెట్టడం, రెండు గుర్రాల మీద స్వారీ చేయడం, రెండావులపాలుకుడవడం కొందరు రాజకీయ వాదుల కుండే రోగం. స్వల్ప సంఘటనలు, అనుమానాలు, అసంతృప్తులు మనసులో ఏర్పడకుండాలే గాని, ఒక సారి ఏర్పడితే చివరకు ఎంత ప్రాణస్నేహితులనైనా పరమ శత్రువులను చేస్తుంటాయి. రాజకీయాలలో విహితాలు, విరోధాలు, ఎడబాట్లు మమేకాలు మంచి నీళ్ల ప్రాయం. అందువల్ల ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు, ఎవరిది దోషం, ఎవరిది లోపం అని నిర్ధారించి వ్రాస్తే, వ్రాసినవాడు ఒకనాడు ఇద్దరికీ విరోధి అవుతాడు. అందువల్ల అటువంటి సున్నిత సంకట విషయాలతో నాకెందుకు చెలగాటం?

శాసనసభ ఎన్నికలలో ప్రారంభమైన అసంతృప్తులు మొన్న నాయకత్వ ఎన్నికతో ముదిరి, నేడు ఎడబాటుకు దారితీశాయి. ప్రభుత్వ ఇంటలిజెన్స్ శాఖ కంటె సమర్థమైన ఇంటలిజెన్స్ విభాగం జనార్ధన రెడ్డి కుంది. నెల్లూరులో వుండే మనకు తెలియని నెల్లూరు సంఘటనలు మనకు తెలిసే లోగా హైదరాబాదులోని జనార్ధన రెడ్డికి చేరి వుంటాయి. అటువంటి జనార్ధన రెడ్డికి నాయకత్వానికి జె.కె. వై.ఎస్. పేరు

తరవ 10 పేజిలో


# సంతాపం



బెజవాడ రామచంద్రారెడ్డి గారు

మాజీ అధ్యక్షుడు,

ఇందుకూరుపేట మండలం

నిగర్వి, మృదు స్వభావి, శాంతమూర్తి,

ఎప్పుడూ నవ్వుతూ పలుకరించే మా మంచి మిత్రుడు

## బెజవాడ రామచంద్రారెడ్డి గారు

చిన్న వయస్సులోనే అకాలంగా స్వర్గస్తు లైనందుకు చింతిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాను.

— జక్కా కోదండరామిరెడ్డి (J.K.),

M.L.A., నెల్లూరు

## పినాకిని తీరం

( 2 పేజీ తరువా)

చెప్పాలనే విషయం తెలియకుండా వుంటుందని ఎట్లా అనుకోగలం? "అనాదరణలు, అవమానాలు, అనుమానాలను" జె.కె. వంటి స్వతంత్రుడు సహించి పడి వుంటాడని ఎట్లా ఆశించగలం? విడిన దారులు మళ్లీ ఒకటి కావాలని మాత్రం కోరుకోగలం!

### మేము ఋణగ్రస్తులమే!

ఋణవిముక్తి - శ్రీ గోపి (పెన్నేపల్లి గోపాలకృష్ణ) కీర్తిశేషులైన తన మేనమామ గూడూరు రాజేంద్ర రావు గారి ముద్రితా ముద్రిత రచనలను సేకరించి ప్రచురించిన 'చరమ లేఖ' పుస్తకానికి వ్రాసిన పరిచయ వాక్యాలకు పెట్టిన శీర్షిక అది. ఎంతో కాలంగా ఈ కార్యం కోసం పడిన తపన,చేసిన తపస్సు విజయవంతంగా నెరవేర్చిన గోపిగారి హృదయంనిండి పొంగి పొర్లిన సంతృప్తికి, సంతోషానికి ప్రతిబింబం ఆ ఒక్క చిన్న మాట!

రాజేంద్ర రావు గారు దివికేగి 47 సంవత్సరాలైంది. అప్పటికి గోపి వయస్సు ఏడెనిమిదేళ్లయినా వుండినదో లేదో ! తన మామ రూపు - రేఖా మాత్రంగా నైనా ఆయన స్మృతిలో వుండినదో లేదో! అటువంటి గోపికి తన మామ గొప్ప రచయిత అనే విషయం జమీన్‌రైతులో వుండగా జమీన్‌రైతు సారథి కీ.శే. తూపిలి పార్థసారథి గారి వల్ల తెలిసింది. జమీన్‌రైతులోని కథలు చూచిన తర్వాత, భారతి, సుబోధినిల వంటి పత్రికలలో కూడా ప్రకటితమైనవనే విషయం తెలుసుకున్నారు. పరిశోధనా జిజ్ఞాస కలవారు కాబట్టి భారతి, సుబోధిని కథలను సేకరించడమే కాకుండా, అముద్రిత రచనలు కూడా వుండవచ్చుననే వూహతో అన్వేషణ సాగించారు. అతని శ్రమ వ్యర్థం కాలేదు. ఆరు ముద్రిత రచనలకు తోడు, రెండు అముద్రిత రచనలు, ఒకటి రెండు అసంపూర్ణ రచనలను కూడా సంపాయించగలిగారు. వాటన్నిటి సమగ్ర రూపమే రాజేంద్ర రావు గారి పలి అందాలు పుట్టి పడుతున్న "చరమ లేఖ". అంటే గోపి ఈ కృషికి ప్రేరణ సారథి గారు, జమీన్‌రైతు అన్నమాట.

రాజేంద్రరావు గారికి గోపి సోదరీసోదరులే కాదు, ఇంకెంత మంది మేనల్లుళ్లు, మేనకోడళ్లు లేరు? అందరూ వున్నత స్థితిలో వున్నవారే. కాని, గోపి రచయిత, పరిశోధకుడు. అందువల్ల ఆ బాధ్యత తనదనుకున్నారు; పట్టుదలగా నెరవేర్చారు; రాజేంద్ర రావును సాహిత్య లోకంలో అమరుణ్ణి చేశాడు. పుస్తకంగా తేవడంలో కాదు గోపి ప్రత్యేకత. 'చరమలేఖ' లోని ప్రతి రచన విశిష్టతను విశేషాన్ని భావావేశంతో భాషా పటిష్టతతో పాఠకుని హృదయాన్ని హత్తుకునేటట్లు విశదీకరించడంలో, విడమరచి చెప్పడంలోనే వుంది. గోపి పరిచయ వాక్యాలు రాజేంద్రరావు రచనలకు విలువ చేకూరుస్తున్నాయి; చెంచి కథ అరవై ఏళ్ల నాటిదని, తెలుగులో తొలి గిరిజన కథ అని గోపి వివరించకుంటే తెలియదు. అదే విధంగా " దివ్యసంభాషణం". 1958 లో తెలుగులో 'విరసం' ప్రచురించిన చైనీస్ మహాకవి లూసన్ రచనతో పోలిక వున్న ఈ నాటికను చైనా భాషరాని రాజేంద్రరావు 1937 లోనే వ్రాశారంటే, అది పూర్తిగా స్వతంత్ర రచన అని, అది అరుదైన కో ఇన్సిడెన్స్ అని గోపి గారు విస్మయంగా వెలిబుచ్చారు. ఈ విధంగా రాజేంద్ర రావు రచనలకు గోపి భాష్యకారుడైనాడు. ఒక్క మాటలో చెప్పాలంటే గోపి పరిచయ వాక్యాలు పుస్తకానికి ప్రాణం!

గోపి తాము ఋణం తీర్చుకున్నా మనదం నాకు మా ఋణ గ్రస్తతను గుర్తు చేసింది. రామానాయుడు గారు తన జీవిత కథను కొంత వరకే వ్రాసి అసంపూర్ణంగా వదలి పోయారు. ఆయన జీవితంలో ముఖ్యమైన దశలు వ్రాయలేక పోయారు. జమీన్‌దారీ వుద్యమం, జమీన్‌రైతు స్థాపక నిర్వహణలో ఎదుర్కొన్న సమస్యలు, పడిన బాధలు, జిల్లా రాజకీయ పరిస్థితులు... ఇవి గ్రంథస్తం కాలేదు. ఆసక్తి గల పరిశోధకుడెవరైనా వుంటే జమీన్‌రైతు పాత సంపుటాల నుండే విషయాన్ని సేకరించి ఆయన జీవిత కథను పూర్తి చేయవచ్చు. అదే విధంగా పద్యాలు, పారడీలు, ఉగాది బిరుదులు, చురకలు చమత్కారాలతో కూడిన వ్యాఖ్యలు సేకరించి దాన్నొక పుస్తకంగా తేవచ్చు. ఈ రెండవ దానికి సంబంధించి శ్రీ బండి నాగరాజా వాలా శ్రమ తీసుకొని పాత సంపుటాలన్నీ తిరగవేసి సమగ్రంగా నోట్సు తీసుకున్నారు. రామానాయుడు గారి జయంతి, సభల్లో వాటిని గూర్చి వ్యాఖ్య సహితంగా అద్భుతంగా ప్రసంగించారు ఒక జయంతి సభలో '! మరు జయంతికి దాన్ని పుస్తక రూపంలో సమర్పించగలనని వేదిక మీద నుండి మాట ఇచ్చారు కూడా. కాని అప్పటి నుండి ఆయన తటస్థ పడలేదు. ఎక్కడెక్కడకు ఎన్ని జాబులు వ్రాసినా జవాబు లేదు. పట్టుదల గల నాగరాజా గారు ఈ విషయంలో ఎందుకు వుదాశీన వైఖరి నవలంబించారో అర్థం కావటం లేదు. ఇప్పుడైనా వారనుకుంటే రేపు జూన్ 3 తేది జయంతి నాటికి పుస్తక రూపంలో తేవచ్చు. ఆయనకైతే విషయం కొట్టిన పిండి. కొత్తవారైతే మొదలెత్తు కోవలసి వుంటుంది.



హైదరాబాదు జూబిలీ హాల్‌లో హరిజన, గిరిజన శాసనసభ్యులు ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్దన రెడ్డిలకు సన్మానం చేశారు; ఆ సభలో మంత్రి పసల పెంచలయ్య ప్రసంగిస్తున్న దృశ్యం!

రామానాయుడు గారి "నా జీవిత విశేషాలు" పూర్తి చేయడానికి ఎవరైనా పరిశోధక పుణ్యాత్ముడు ముందుకు రాగలిగితే ధన్యులం. అదే విధంగా నాగరాజా గారు తాను చేపట్టిన పనిని పూర్తి చేసి పంపగలిగితే, రామానాయుడు గారి కవితా ప్రక్రియల విశిష్టతను పాఠకలోకానికి అందజేసిన కీర్తికి పాత్రుడవుతారు. లేకుంటే దానికి తగిన వేరొక పరిశోధకుణ్ణి ఆశ్రయించ వలసి వుంటుంది. 'జమీన్‌రైతు' ద్వారా మనుషులమైన మేము రామానాయుడు గారి ఋణం తీర్చుకోగలమో లేదోననే మానసిక వేదన వెంటాడుతుంటుంది. ఎటులున్నదో మరి!


ప్రియాంక శారీస్

సంక్రాంతి బంపర్ డిస్కౌంట్ (Seconds)

5% to 20% రిబేట్
నెల్లూరు టౌన్ హాలులో
జనవరి 2, 3 తేదులలో
ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు

ప్రదర్శన మరియు విక్రయం
బెంగాల్ గోల్డ్ ప్రింట్, బెంగాల్ పిగ్మెంట్ ప్రింట్స్, బెంగాల్ కాటన్, ఫ్యాన్సీ శారీస్, జార్జెట్, టెక్సో మార్బుల్స్, ఫ్లాక్ మెటీరియల్స్ సిల్క్ శారీస్


## ఉత్తరక్రియలు

మా మూలపురుషుడు, పూర్ణాయుష్కుడు

## అత్తివరపు వెంకట సుబ్బారెడ్డి గారు (92 సం)

మాదరాజు గూడూరు

28.12.92 తేది స్వర్గస్థులైనారు

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి

### ఉత్తరక్రియలు

**8.1.1993** తేది శిలా ప్రతిష్ఠ

**9.1.1993** తేది శిలోద్వాసన

మాదరాజు గూడూరులో మా స్వగృహమున జరుగును.

భార్య: కౌసల్యమ్మ

కుమారులు - కోడళ్ళు: రామచంద్రారెడ్డి - విమల ; రంగనాథరెడ్డి - రాజ్యలక్ష్మి

కుమార్తెలు - అల్లుళ్ళు: పుట్టంరెడ్డి సుశీలమ్మ - రామచంద్రారెడ్డి ; యరబాక రాజేశ్వరమ్మ ;
పాలిచెర్ల శారదమ్మ - జనార్ధన రెడ్డి ;
సిద్దారెడ్డి దేవసేన - ఎస్. వి. కృష్ణారెడ్డి ;
ఇరువూరు జానకమ్మ - శ్రీనివాసులు రెడ్డి ; మన్నెమేల అహల్య
మన్నెమేల సునీత - సాయిబాబురెడ్డి

మనుమళ్ళు - మనుమరాళ్ళు



# శుభాభినందనలు



తెలుగుదేశం పార్టీలో నిజాయితీగా వుంటూ, ఎంతో మంది మహారథులు, యోధానయోధులు ఆశించిన నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిని పొందిన యువకుడు, మా మిత్రుడు

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారిని

మనసారా అభినందిస్తూ, పార్టీలోనూ ప్రజలలోనూ రాణింపు పొంది ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆశిస్తూ, శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

పి. ఫణికుమార్ రెడ్డి — డి. శివకుమార్ రెడ్డి

యస్. శ్రీనివాసులు రెడ్డి — కె. చంద్రారెడ్డి

కోకిల పిక్చర్స్ – నెల్లూరు

# శ్రద్ధాంజలి



మా అభివృద్ధి కారకుడు

## బద్దెవోలు మస్తాన్ రెడ్డిగారు

వీరంపల్లి

28.12.92 తేది అకస్మాత్తుగా హృదయచలనమా తనువు చాలించారు
వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

5.1.1993 తేది మంగళవారం నిలుపు
6.1.1993 తేది బుధవారం ఎత్తురేవు

వీరంపల్లిలో మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

భార్య : రుక్మిణమ్మ

కుమారులు - కోడళ్ళు: నారాయణ రెడ్డి Advocate - డా. అహల్యారెడ్డి
శ్రీహరిరెడ్డి M.Sc., (Ag) - డా. కృష్ణవేణి ; మాధవ రెడ్డి - సౌజన్య

కుమార్తెలు - అల్లుళ్లు: పార్లపల్లి సునీత - చంద్రశేఖర రెడ్డి (ఇంజనీరు)
చెన్నూరు విజయలక్ష్మి - మనోహరరెడ్డి

మనుమలు - మనుమరాండ్రు: వంశి, శశి, హరి, శ్రీకాంత్, హర్షవర్ధన్,
హరిత, మమత, సుధ, మాధవి, అమూల్య, మాధురి.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.